టీబీజీకేఎస్ కార్యాలయంలో ప్రహరీ కూల్చుతున్న జేసీబీ

టీబీజీకేఎస్ ఆఫీస్ ప్రహరీ కూల్చివేత

- నిరసన వ్యక్తం చేసిన యూనియన్ నేతల అరెస్ట్

గోదావరిఖని, డిసెంబర్ 27: పట్టణంలోని టీబీజీకేఎస్ కార్యాలయానికి చెందిన కమాన్, ప్రహరీని సింగరేణి ఆర్జీ-1 ఎస్ అండ్‌పీసీ సిబ్బంది శుక్రవారం కూల్చివేశారు. దీంతో టీబీజీకేఎస్ ఆర్జీ-1 ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి రాంచందర్, నాయకుడు చిలుకూరి సతీశ్ అడ్డుగా బైఠాయించి నిరసన తెలిపారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్టేషన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ నాయకులు మాట్లాడారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అక్రమంగా కార్యాలయం కమాన్, గోడను కూల్చివేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ముందస్తు సమాచారం ఇస్తే తాము సహకారం అందించేవారమని, ఇలా నిరంకుశంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అభివృద్ధి పేరిట విధ్వంసం చేయడం అధికారులకు తగదన్నారు. ఇప్పటికే ఉపాధి కోల్పోయి రోడ్డున పడిన బాధితులకు పునరావాసం కల్పించి అభివృద్ధిలో ముందుకు సాగాలని వారు హితవు పలికారు.

డస్ట్‌బిన్లు బయటకు...

- 'నమస్తే' కథనం ఎఫెక్ట్
- రెండు రోజుల్లో రోడ్డెక్కనున్న కొత్త ట్రాక్టర్లు, ట్రాలీలు

కోల్‌సిటీ, డిసెంబర్ 27: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహనకు కొనుగోలు చేసిన డస్ట్‌బిన్‌లు బయటకు వచ్చాయి. నగరంలోని వివిధ జనం రద్దీ ప్రాంతాలు, ఆలయాలు, ప్రధాన కూడళ్లలో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ద్వారా దాదాపు రూ.1.17 కోట్లతో రామగుండం బల్దియా కొత్త వాహనాలు కొనుగోలు చేసింది. వీటిలో రూ.45 లక్షలతో ఐదు ట్రాక్టర్లు, మరో రూ.64 లక్షలతో 8 ఆటో ట్రాలీలు, రూ.7 లక్షలతో 72 డస్ట్‌బిన్‌లు ఉన్నాయి. ఐతే వీటిని నెల రోజులుగా కార్యాలయం ఆవరణలోనే ఉంచడంతో ఈనెల 21న 'నమస్తే తెలంగాణ' లో 'రూ. 1.1 7 కోట్లతో కొని..వదిలేసి' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన నగర పాలక అధికారులు ప్రస్తుతానికి డస్ట్ బిన్లను నగరంలో అక్కడక్కడ ఏర్పాటు చేస్తున్నారు. మరో రెండు రోజుల్లో ట్రాలీలు, ట్రాక్టర్లు కూడా రోడ్డెక్కనున్నట్లు శానిటేషన్ విభాగం ఇన్ ఛార్జి సునీల్ రాథోడ్ తెలిపారు.

జవహర్‌నగర్‌లోని దుర్గాదేవి ఆలయం ఎదుట బల్దియా డస్ట్‌బిన్లు

వేతన బకాయిలు చెల్లించాలి

- మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి
- గ్రామ పంచాయతీ కార్మికుల రిలే దీక్షలు

పెద్దపల్లి టౌన్: రిలే దీక్షలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు

పెద్దపల్లి టౌన్, డిసెంబర్27: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు రిలే దీక్షలు చేపట్టారు. వేతన బకాయిలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని నినదించారు. టోకెన్ సమ్మెలో భాగంగా రిలే దీక్షలు చేయనున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం జ్యోతి తెలిపారు. పెద్దపల్లిలోని అమరుల స్తూపం వద్ద శుక్రవారం పంచాయతీ కార్మికుల రిలే దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జీపీ కార్మికులు మాట్లాడారు. జీవో 51ని సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. రెండో పీఆర్సీ పరిధిలోకి పంచాయితీ సిబ్బందిని తీసుకురావాలని, జీవో 60 ప్రకారం వేతనాలు కేటగిరీల వారీగా చెల్లించాలన్నారు. ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రీన్ చాలన్ ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్మికులందరికి ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని, చనిపోయిన, అనారోగ్యంగా ఉన్న కార్మికుల పిల్లలకు వారి స్థానంలో ఉద్యోగావకాశం ఇవ్వాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు దొంత కనకయ్య, మామిడిపల్లి తిరుపతి, జంగపల్లి నరేశ్, అశోక్, ముస్తాపా, నర్సయ్య, నాగరాజు, శ్రీనివాస్, స్వప్న, మల్లమ్మ, లక్ష్మి, రాజయ్య, నాయకులు, కార్మికులు పాల్గొనారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

ధర్మారం ,డిసెంబర్ 27: జీపీల్లో మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పంచాయతీ కార్మికుల డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామపంచాయతీ కార్మికులు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ రిలే దీక్షలకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష ,కార్యదర్శులు ఆకుల రాజయ్య,రవి, జీపీ కార్మికులు శ్రీనివాస్,అశోక్,ఎల్తూరి శంకరయ్య, రాజు,మల్లేష్,శంకర్,దుర్గయ్య, డెలి నాయక్, నర్సయ్య, చిన్న లచ్చవ్వ,పెద్ద లచ్చవ్వ,రాజేశ్వరి,పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మె

రామగిరి, డిసెంబర్ 27: పంచాయతీ కార్మికులకు గత ఐదారు నెలల కాలం నుంచి జీతాలు సరిగా అందకపోవడంతో పాటు ఇతర డిమాండ్లపై అన్ని కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జీపీ కార్మికులు సమ్మెలోకి వెళ్లారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు కన్నూరి రాంచందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సమ్మెలో పాల్గొన్నట్లు తెలిపారు. ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించి సంతాప దినంగా పాటించారు. కార్యక్రమంలో దొడ్డిపాటి కనకయ్య, చిందం శంకర్, డైరీ శంకర్, సమ్మయ్య, రామగిరి అశోక్, సాగర్, ముత్యాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి : నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

కార్మికుల నిరసన

రామగిరి, డిసెంబర్ 27: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మండల మహాసభ ప్రధాన కార్యదర్శి పూసాల రమేశ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. మధ్యాహ్న భోజన కార్మికులను వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయని పేర్కొన్నారు. అరకొరగా మెస్ బిల్లులు పెంచుతూ రెండు కూరలు వండాలని, మార్కెట్‌లో రూ.8 కోడిగుడ్డు ధర ఉంటే కేవలం రూ.5 లు మాత్రమే ఇస్తుందన్నారు. కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, నిత్యవసర సరుకులు అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసినట్లుగానే చేయాలన్నారు. లేదంటే సంక్రాంతి తర్వాత సమ్మెలోకి వెళ్తున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో బొల్లపల్లి రజిత, బెల్లంకొండ విజయ, కొత్తపల్లి సుజాత, సిద్ధ శైలజ, సంజన, సునీత తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు

బాధితులను పరామర్శిస్తున్న పుట్ట మధూకర్

బాధిత కుటుంబాలకు పరామర్శ

ముత్తారం, డిసెంబర్ 27: మండలంలోని మచ్చుపేటలో మార్త రాజమ్మ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న గాదె స్వామిని పరామర్శించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు నూనె కుమార్ , బీఆర్ఎస్ నాయకులు రామగళ్ల మధుకర్ పాల్గొన్నారు.

టీబీ రహిత సమాజ నిర్మాణానికి కృషి

అవగాహన కల్పిస్తున్న వైద్యారోగ్యశాఖ అధికారులు, సిబ్బంది

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 27: క్షయ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని క్షయ ప్రోగారమం పర్యవేక్షకుడు దేవ తిరుపతి అన్నారు. రాఘవాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో కొత్తపల్లిలో శుక్రవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ర్యాలీ తీశారు. నిక్షయ్ శిబిర్ 100 రోజుల పథకంలో భాగంగా క్షయ శిబిరం నిర్వహించారు. వ్యాధిగ్రస్తుల్లో స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డీపీఎం కే ప్రభాకర్, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీహర్ష , హెచ్‌ఈవో సాంబయ్య, తిరుపతమ్మ, ఏఎన్ఎం సరోజ, ఆశా వర్కర్‌లు సరోజ, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ రమేశ్

ఓదెల, డిసెంబర్ 27: పొత్కపల్లి ఎస్ఐ రమేశ్ ఆధ్వర్యంలో గుంపుల గ్రామంలో శుక్రవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేశారు. ఇటీవల నూతనంగా ఎస్ఐగా బాధ్యతలను చేపట్టిన రమేశ్ వాహనాల తనిఖీ ద్వారా రోడ్డు భద్రతల గురించి ప్రజలకు తెలియజేస్తున్నారు. మద్యం తాగి వాహనాలను నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని కోరారు. మైనర్‌లకు వాహనలు ఇస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సీపీఐ ఆవిర్భావ వేడుకలు

జెండా ఎగుర వేస్తున్న నాయకులు

ఓదెల, డిసెంబర్ 27: సీపీఐ వందేళ్ల ఆవిర్భావ వేడుకలను పుర్కరించుకుని ఓదెల మండల కేంద్రంలో వేడుకలను శుక్రవారం ఈ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం సీపీఐ జెండాను ఎగురవేశారు. దేశంలో దోపిడి పాలన పై పోరాటాలు చేసిన ఘన చరిత్ర సీపీఐ పార్టీకి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆది మధుసుదన్‌రావు, సామ మోహన్‌కుమార్, ఈరవేని శంకర్, తుమ్మల బాపు, ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మానస్‌కుమార్, పల్లె గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ కార్యవర్గం

క్లబ్ సభ్యులను సన్మానిస్తున్న సత్యనారాయణ

ధర్మారం ,డిసెంబర్ 27: 2025కు గాను ధర్మారం మండల వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నూతన కార్యవర్గాన్ని క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం సత్యనారాయణ శుక్రవారం ధర్మారం మండల కేంద్రంలో ప్రకటించారు. క్లబ్ అధ్యక్షుడిగా మల్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్రీనివాస్, కోశాధికారిగా గుంత సతీశ్‌లను నియమించినట్లు వెల్లడించారు. క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ క్లబ్ నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు తాటిపల్లి వంశీకృష్ణ ,మల్యాల శివ ఈగం ప్రసాద్,ఎలగందుల అశోక్, బీరెల్లి రామ్మోహన్ , కొల్లూరి కిషోర్ పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతో ప్రజాస్వామిక విప్లవం

అంతర్గాం, డిసెంబర్ 27ః విప్లవ సంస్థల విలీన ఐక్య ఉద్యమాల ద్వారానే నూతన ప్రజాస్వామిక విప్లవం సాధ్యమని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కొల్లూరి మల్లేశ్ అన్నారు. ఈమేరకు మండల కేంద్రంలో శుక్రవారం న్యూడెమోక్రసీల విలీన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 2013లో వివిధ కారణాల రీత్యా విడిపోయిన న్యూడెమోక్రసీ పార్టీలు విలీనం అవ్వాలనకోవడం శుభ పరిణామమని అన్నారు. దేశంలో మతోన్మాద బీజేపీ మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. 28న హైదరాబాద్‌లో జరిగే విలీన సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మేరుగు చంద్రయ్య, వేల్పుల సాంబయ్య, పైడిపల్లి రమేశ్, కట్కూరి వెంకటేశం, రమేశ్, కేశవ్, రమేశ్, లింగయ్య, భూక్య రాజు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మాజీ ప్రధాని మన్మోహన్‌కు నివాళి

పెద్దపల్లి : మౌనం పాటిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమత, కమిషనర్ వెంకటేశ్

ఎలిగేడు,డిసెంబర్ 27 : ఎలిగేడు మండలం శివపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకునారు. మన్మోహన్ సింగ్ మృతి దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు.

సుల్తానాబాద్, డిసెంబర్ 27 : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అయిల రమేశ్, అసోసియేషన్ ప్రెసిడెంట్ బీ రవీందర్, కార్యదర్శి మంద శ్రీనివాస్, సభ్యులు కందుకూరి ప్రకాష్‌రావు, కొలిపాక రవీందర్ ఉన్నారు.

ఓదెల, డిసెంబర్ 27: కొలనూర్‌లో కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు. ఇక్కడ పెద్దపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, జంగం కొమురయ్య, శివశంకర్, అశోక్, కొమురయ్య, సురేశ్, చంద్రయ్య, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి, డిసెంబర్27: మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి చింతిస్తూ శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి, కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు, మేనేజర్ కట్ట శివప్రసాద్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ కే సతీష్, టీపీవో శ్రీహరి, టీపీఎస్ వినయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 27: మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అకాల మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ శుక్రవారం కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ నగరపాలక మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, కార్పొరేటర్లు మహకాంళి స్వామి, పాతిపల్లి ఎల్లయ్య, దాతు శ్రీనివాస్, కొలిపాక సుజాత, నాయకులు దీటి బాలరాజ్, పెద్దెల్లి ప్రకాశ్, రాజిరెడ్డి, ఓదెలు, గట్ల రమేశ దాసరి సాంబమూర్తి, ఆసిఫ్‌పాష, సింహాచలం, సాంబమూర్తి, యుగేందర్, గడ్డం శ్రీనివాస్, యాకూబ్, తదితరులు ఉన్నారు.

పెద్దపల్లి : మౌనం పాటిస్తున్న అధికారులు, సిబ్బంది.

ఎస్సీ వర్గీకరణను అడ్డుకోలేరు

పెద్దపల్లి టౌన్, డిసెంబర్27: ఎవరెన్ని కుట్రలు చేసినా ఎస్సీ వర్గీకరణను అడ్డుకోలేరని బీజేపీ దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాదిగల ఏబీసీడీ వర్గీకరణను అడ్డుకుంటామని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ వ్యాఖ్యానించడంపై సదానందం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏంపీ వైఖరిపై సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 40 ఏళ్లుగా దళితుల పేర్లతో వేల కోట్లు ఆర్జించి కంపెనీలు స్థాపించుకున్నారే తప్ప పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక్క దళితుడు కూడా బాగుపడలేదని విమర్శించారు. ఎన్ని కుటుంబాలకు మేలు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.

సీఐటీయూ గేట్‌మీటింగ్

గోదావరిఖని, డిసెంబర్ 27: జీడీకే 1,3 ఇంక్లైన్‌లో శుక్రవారం సీఐటీయూ అనుబంధ సింగరేణి యూనియన్ గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి మాట్లాడారు. సింగరేణిలో పోరాటంతోనే హక్కులు సాధించుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయాలన్నారు. ఇక్కడ గని పిట్ సెక్రటరీ దాసరి సురేశ్, నాయకులు మేదరి సారయ్య, ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, తోర నగరహరి, రావు, వేణుగోపాల్‌రెడ్డి, శంకరన్న, సురేశ్ ఉన్నారు.

అడ్రియాల గనికి బంగారు భవిష్యత్

- కోలిండియా సాంకేతిక సలహాదారు డాక్టర్ వీరారెడ్డి

రామగిరి : డాక్టర్ వీరారెడ్డిని సన్మానిస్తున్న జీఎంలు

రామగిరి, డిసెంబర్ 27: సింగరేణి ఏపీఏ ఏరియా అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు బంగారు భవిష్యత్ ఉందని కోలిండియా సాంకేతిక సలహాదారు డాక్టర్ వీరారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన అడ్రియాల గనిని సందర్శించారు. సూర్యాపేట జిల్లాకు చెందిన డాక్టర్ వీరారెడ్డి సింగరేణిలో సుదీర్ఘకాలం పని చేసి కోలిండియా సంస్థ టెక్నికల్ డైరెక్టర్‌గా పని చేసి గత ఆగస్టులో ఉద్యోగ విరమణ పొందారు. బొగ్గు గనులపై అపార అనుభవం కలిగిన వీరారెడ్డి సేవలను గర్తించిన కేంద్ర ప్రభుత్వం గత నెలలో టెక్నికల్ అడ్వయిజర్‌గా నియమించింది. ఈ క్రమంలో అడ్రియాల గని నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన ఆయన శుక్రవారం ఈ ప్రాంతంలో పర్యటించారు. ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు అధికారి కొలిపాక నాగేశ్వరరావు, ఇంజనీర్ యాదయ్య, ఎస్‌వోటూ జీఎం రఘుపతి మేనేజర్ జనార్దన్, ఇంజనీర్ రఘురాం, సీనియర్ పీవో రవిచంద్ర ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గనికి ఎంతో భవిష్యత్ ఉందన్నారు. ఓసీపీలలో బొగ్గు ఉత్పత్తి తగ్గుతున్న దృష్ట్యా భూగర్భ గనులపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. 600 మీటర్ల లోతు నుంచి 800 మీటర్ల లోతులో ఉన్న బొగ్గు తీయాలంటే ఎన్నో లాంగ్‌వాల్ గనులు అవసరమన్నారు. ఈ గనిలో నాలుగు సిమ్‌లు, 12 ప్యానల్స్ ఉన్నాయనీ, సుమారు 555 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం అత్యధిక లాంగ్‌వాల్ టెక్నాలజీ ద్వారా బొగ్గు తీస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో రోడ్డు హెడర్స్ కంటిన్యూస్ మైనర్స్ లాంటి యంత్రాలు ఈ గనిలో ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఉద్యోగులకు శ్రమను తగ్గించే ఉద్దేశంతో మ్యాన్ వైండింగ్ ఏయిర్ షాఫ్ట్‌ను నిర్మించబోతున్నారన్నారు. అనంతరం ఆయనను జీఎం వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు సన్మానించారు.

వీరారెడ్డికి ఘన సన్మానం

గోదావరిఖని, డిసెంబర్ 27: కోలిండియా సాంకేతిక సలహాదారు డాక్టర్ వీరారెడ్డి శుక్రవారం రామగుండంకు వచ్చారు. స్థానిక ఇల్లందు క్లబ్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో రామగుండం రీజియన్ జీఎంలు, భూపాల్‌పల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, జీఎంలు వారి సతీమణులు వీరారెడ్డిని సన్మానించారు. తెలంగాణ బిడ్డగా తన విధుల్లో క్రమశిక్షణ, స్నేహపూర్వకగా మన్ననలను పొందిన అధికారి సేవలను కొనియాడారు. సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆర్జీ-1 జీఎం సేఫ్టీ గుప్తా, జీఎం క్వాలిటీ బైదయ, రామగుండం రీజియన్ 1,2,3ఎ, ఎల్‌పీ జనరల్ మేనేజర్లు సుధాకర్, సూర్యానారాయణ, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, దేవేందర్, సుశాంత్, రాజ్‌కుమార్, రాజేందర్‌రెడ్డి, ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, అధికారులు ఉన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఐదు ఆవులు మృతి

మంథని, డిసెంబర్ 27: గుర్తు తెలియని వాహనం ఢీ కొన్న ప్రమాదంలో ఐదు ఆవులు మృతి చెందాయి. ఈ ఘటన మంథనిలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉనాయి. స్థానిక మున్సిపల్ పరిధిలోని గంగాపురి సమీపంలో మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఐదు ఆవులు శుక్రవారం తెల్లవారుజామున అక్కడిక్కడే మృతి చెందాయి. ఐదు ఆవులు ప్రధాన రహదారిపై చెల్లాచెదురుగా రక్తపు మడుగులో ఉన్న తీరును చూసి పలువురు కంట తడి పెట్టుకున్నారు. కాగా ఆవులను ఏ వాహనం ఢీ కొట్టిందని విషయం తెలియరాలేదు.

భర్త కాపురానికి రానివ్వడం లేదని భార్య ఆందోళన

ఎలిగేడు,డిసెంబర్ 27 : తన భర్త కాపురానికి రానివ్వడం లేదం టూ ఓ మహిళ ఆందోళనకు దిగింది. శుక్రవారం భర్త ఇంటి ఎదుట బైఠా యించింది. ఈ ఘటన ఎలిగేడులో చోటు చేసుకుంది. బాధితురాలు సౌజన్య తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన గుర్రం దేవేందర్‌కు కన్నాల గ్రామానికి చెందిన నాగుల సౌజన్యతో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. అయితే దేవేందర్‌కు అప్పటికే పెళ్లైందని, మొదటి భార్యతో కోర్టులో కేసు నడుస్తుందని వివాహమైన తర్వాత తనకు ఈ విషయం తెలిసిందని సౌజన్య వాపోయింది. తన తల్లితో సహా మద్దతుగా పలువురుతో భర్త దేవెందర్ ఇంటి ముందు బైఠాయించింది.తనకు న్యాయం జరిగే దాకా భర్త ఇంటిముందు బైఠాయింపు కొనసాగుతుందని సౌజన్య పేర్కొంది.జూలపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కౌన్సిలింగ్ చేస్తున్నారు.

భర్త ఇంటి ఎదుట బైఠాయించిన సౌజన్య

షార్ట్ సర్క్యూట్‌తో వస్తువులు దగ్ధం

ఓదెల, డిసెంబర్ 27: పొత్కపల్లికి చెందిన శనిగరపు కుమార్ ఇంట్లో షార్ట్ సర్క్యుట్ కారణంగా ఇంట్లోని వస్తు, సామగ్రి శుక్రవారం తెల్లవారుజామున దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యుట్‌తో టీవీ, కూలర్, ఫర్నిచర్, బట్టలు ఇతర సామగ్రి కాలిపోయాయి. దాదాపు రూ.2లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు తెల